

1 BEST SELLING AUTHOR

# సూర్యదేవర రామ్ మోహన రావు

AUTHOR OF HIGHEST NUMBER OF NOVELS IN TELUGU



# ఇలాగే ప్రేమించి నిరూపించు - 2

తెలుగులో అత్యంత ఎక్కువ సోషల్ నవలలు రాసి రికార్డ్ సృష్టించి
125 వ నవలకు చేరువవుతున్న మీ అభిమాన రచయిత
The Number One Best Selling Author

# సూర్యదేవర రామ్మోహనరావు

# ఇలాగే ప్రేమించి నిరూపించు-2

మోడల్ పబ్లికేషన్స్

**ILAAGE PREMINCHI NIROOPINCHU - II**

(Direct Novel)

By

**SURYADEVARA RAM MOHANA RAO**
Sri Venkata Anantha Sai Nilayam
Plot No.63, Road No.71
Nava Nirman Nagar, Jubilee Hills
Hyderabad - 500 096
E-mail : suryadevaranovelist@gmail.com
www.suryadevararammohanrao.com
www.suryadevaranovelist.com.

Published by:
**MODEL PUBLICATIONS**

Edition : **2016**

Price :
**₹. 80-00**

Cover Design :
**DURGA RAO**

Printers :
Vijayawada.

# ఇలాగే ప్రేమించి నిరూపించు-2

పెద్ద హాలు...

అతి ఖరీదయిన అలంకరణలతో స్పెషల్‌గా తయారుచేసిన విశాలమైన హాలు-

కుడిపక్క గుండ్రంగా విచిత్రంగా కన్పించే ఎక్వేరియమ్-అందులో గోల్డెన్ ఫిష్ ఈతలు కొడుతున్నాయి.

విశాలమైన ఆలివ్ కలర్ సోఫామీద కూర్చున్నాడు రాజ్‌మోహన్‌రావు.

లోనికొస్తున్న జానకిని-ఒక్కక్షణం కన్నార్పకుండా చూసాడు. జానకి ఇటాలియన్ గర్ల్‌కు, ఆంధ్రా చీర కట్టినట్టుగా వుంది ఆ సమయంలో.

జానకి బెనారస్ పట్టుచీర కట్టుకుంది.

ఆ పట్టుచీర తన పెళ్ళినాటిది – అయినా నిన్ననే మార్కెట్లో కొన్నట్టుగానే ఉంటుంది.

రాజ్‌మోహన్‌రావుకి పట్టుచీరలంటే చాలా ఇష్టం.

రెండు చేతులూ ముకుళించి తనకు నమస్కరించిన జానకి వేపు చూసి–

"కూర్చో...." ఎదురుగావున్న సోఫావేపు చెయ్యి చూపిస్తూ అన్నాడు.

జానకి కూర్చుంటున్న సమయంలో ఆమెను నిలువెల్లా ఒకసారి చూసాడు.

"కాఫీ... టీ... కూల్‌డ్రింక్... హాట్...." చివరి మాట అంటూ నవ్వాడు రాజ్‌మోహన్‌రావు ఏం చెప్పలేదు జానకి.

ఇంటర్‌కమ్ తీసుకుని తనే చెప్పాడు.

"రెండు యాపిల్ జ్యూస్"

రెండు నిమిషాల తర్వాత రెండు వెండిగ్లాసుల్లో యాపిల్ జ్యూస్ వచ్చింది.

"డోంట్ ఫీల్ టెన్షన్... బీ ఫ్రీ... సమర్థే అంతా చెప్పాడు. బైదిబై... సమర్థకి, నీకు పరిచయమై ఎన్ని రోజులయింది" మొదటి ప్రశ్న వేసాడు.

"నిన్నటికి పదిరోజులు" చెప్పింది జానకి.

"నేనడిగేది ముఖాలు చూసుకున్నప్పటినుంచీ కాదు... మీ ఇద్దరి మధ్యా మాటలు కలిసి...."

"అయిదు లేదా ఆరురోజులు"

"ఫైవ్ ఆర్ సిక్స్ డేస్... ఓన్లీ డేస్...." నొక్కి పలుకుతూ అన్నాడు.

"ఇంతకుముందు నీకు బాయ్‌ఫ్రెండ్స్ ఉన్నారా?"

"లేరు"

"కాలేజీలో నీతో ఎవరూ స్నేహం చెయ్యడానికి ప్రయత్నించలేదా?"

"లేదు"

"అయ్ డోంట్ బిలీవ్ ఇట్... బికాజ్ ప్రతి అమ్మాయినీ అల్లరి పెట్టడానికి ప్రయత్నించే అబ్బాయిలు అందమైన అమ్మాయిల్ని వదిలిపెడతారని నేనను కోను."

జానకి జవాబు చెప్పలేదు– ఆశ్చర్యపోతోంది ఆయన ప్రశ్నలకు.

"నువ్వు ఏ విషయాన్నీ దాచాల్సిన అవసరంలేదు... చెప్పు పర్వాలేదు" అడిగాడు రాజ్‌మోహన్‌రావు.

జానకి అంతంత కళ్ళతో అతనివేపు చూసింది వింతగా.

"రెండు మూడుసార్లు హాంట్‌చేసి టీజ్ చేసారు... ఒకసారి ప్రిన్సిపాల్‌కి కంప్లయింట్ చేసాను.. రెండోసారి తిట్టాను.. ఎందుకోగానీ నన్ను వదిలేసారు."

ఒక్కక్షణం నిశ్శబ్దం...

"లవ్‌లెటర్స్ ఎప్పుడూ రాలేదా?"

"వచ్చాయి."

"ఎన్ని"

"చాలా"

"చాలా అంటే?"

"పదో, పాతికో"

"వాటికి రిప్లయ్ ఇచ్చావా?"

"లేదు... కాల్చిపారేసాను" చెప్పింది జానకి.

"వెంటనే చింపి పారెయ్యకుండా ఇంటికి తీసుకొచ్చి తీరుబడిగా కాల్చి పారేసావంటే ఆ ఉత్తరాల్లో ఎముందో చదివావన్నమాట" రాజ్‌మోహన్‌రావు అంత నిశితంగా అడుగుతాడని ఊహించలేదు జానకి.

ఒకపక్క ఆయన అడుగుతున్న ప్రశ్నలకు జవాబులు చెప్తూనే ఓరకంట అతని ఎక్స్‌ప్రెషన్స్‌ని, కదలికల్నీ, మాట్లాడుతున్నప్పుడు మారుతున్న భంగిమల్నీ గమనిస్తోంది. ఆయన మెంటాలిటీనీ అబ్జర్వ్ చెయ్యడానికి ప్రయత్నిస్తోంది జానకి.

"చదివాను-ఆ వయసులో క్యూరియాసిటీ వల్ల చదివాను" నెమ్మదిగా చెప్పిందామె.

"గుడ్... ఇలా సూటిగా జవాబు చెప్పేవాళ్ళంటే నాకిష్టం. బైదిబై నీ జీతం ఒక్కటే మీ ఇంటికి ఆధారమనుకుంటాను."

"అవును"

"మరి నీ వాళ్ళను నడిరోడ్లో వదిలిపెట్టి నువ్వు పెళ్ళిచేసుకుంటావా?"

"పెళ్ళయినా నేను ఉద్యోగం చేస్తాను. మగవాళ్ళు మాత్రమే బయట పనిచెయ్యాలి- సంపాదించాలి ఆడాళ్లు ఇంట్లో కూర్చుని వండివారిస్తే చాలనే

సిద్ధాంతం అంటే నాకసహ్యం. కనుక పెళ్ళయ్యాకకూడా ఉద్యోగం చేస్తాను. ఆ జీతాన్ని మా వాళ్ళకిస్తాను... ఆ షరతు మీదే పెళ్ళిచేసుకునేది."

"ఆ షరతుకి నిన్ను పెళ్ళిచేసుకునే వ్యక్తి ఒప్పుకోకపోతే"

"నన్ను ప్రేమించే వ్యక్తి నా సమస్యను అర్ధం చేసుకుంటాడు" ధీమాగా చెప్పింది జానకి.

ఒక్కక్షణం ఆయనేం మాట్లాడలేదు– భృకుటి మడిచి కాసేపు ఆలోచనలో పడ్డాడాయన.

ఆయనేదో సీరియస్ ప్రశ్న అడగాలనుకుంటున్నాడనే విషయం జానికికి అర్థమైపోయింది.

"నీ దృష్టిలో ప్రేమంటే ఏంటి? స్పష్టంగా చెప్పగలవా?" సూటిగా చూసాడాయన ఆయన కళ్ళల్లోకి చూడలేక కళ్ళు తిప్పుకుంది ఆమె.

"ప్రేమంటే రెండు మనసుల కలయిక– జీవితకాలపు బంధానికి వంతెన"

"కొటేషన్‌లు చక్కగానే వుంటాయి– నా దృష్టిలో ప్రేమంటే ఏమిటో తెలుసా?"

"చెప్పండి"

"బిగ్‌జీరో... సున్న... లవ్ ఈజ్ ఎ నాన్సెన్స్."

"జీరోకి మేథ్స్‌లో చాలా విలువుంది" అంది జానకి.

"ప్రేమలకీ, లెక్కలకీ సంబంధంలేదు" ఖరాకండీగా చెప్పాడు రాజ్‌మోహన్ రావు.

"నా దృష్టిలో ప్రేమంటే ఒంటరి అంకె... ఒకటిలాంటిది"

"ప్రేమ ఒంటరి అంకేనా... రెండనుకున్నాను" అంటూ నవ్వాడు ఆయన.

జానకికి నవ్వురాలేదు – కోపం వచ్చింది.

"ప్రపంచంలో నిజమైన ప్రేమ అయ్ మీన్ ట్రూ లవ్ ఉందంటావా?" అడిగాడు రాజ్‌మోహన్‌రావు.

"నిజమైన ప్రేమ లేకపోతే సృష్టిలేదు"

"నేనడిగింది ఫిలాసఫీ గురించికాదు... ప్రేమ గురించి. ప్రపంచంలో గొప్ప ప్రేమికులు ఉన్నారంటావా?"

ఆ మాటకు నవ్వింది జానకి.

"మీకు తెలీదు... షాజహాన్, ముంతాజ్ ప్రేమకో వండర్‌ఫుల్ మార్బుల్ కొటేషన్ తాజ్‌మహాల్....."

"నో! యూ ఆర్ రాంగ్... చాలా మందికి తాజ్‌మహల్ గురించి తెలీదు. షాజహాన్, ముంతాజ్ మధ్య చాలా కాలం వైవాహిక జీవితం తర్వాత పుట్టిన ఆత్మీయతకు తాజ్‌మహల్ చిహ్నం. దానిని లవ్ అనేపదానికి వాడకూడదు...." రాజ్‌మోహన్‌రావు అలా చెప్పగలడని ఊహించలేదు జానకి.

"మీరనే ఆత్మీయత ప్రేమలో ఒక భాగం మాత్రమే! ప్రపంచములో గొప్ప ప్రేమికులు గిరించి అడిగారులైలా-మజ్నూ, సలీం- ఆనార్కలి, రోమియో-జూలియట్ అమర ప్రేమికులుకారా...." ఆవేశంగా, ఉద్వేగంగా చెప్పింది జానకి.

"నువ్వు చెప్పిన వాళ్ళెవరూ నాకు తెలీదు" నవ్వుతూ అన్నాడు రాజ్ మోహన్‌రావు.

"నాక్కూడా తెలీదు-" తను నవ్వింది జానకి కావాలనే.

రాజ్‌మోహన్‌రావు జానకి కళ్ళవేపు సూటిగా చూసాడు.

"ప్రపంచలో ప్రేమకు ముందు రెండు విషయాలుంటాయి... ఎట్రాక్షన్, ఇన్‌ఫాట్యులేషన్, ఈ రెండిటినీ ప్రేమగా పొరబడి చాలామంది తొందరపడి పెళ్ళిళ్ళు చేసేసుకుంటారు ఐ బిలీవ్ ఇట్.... దేరీజ్ నో లవ్ ఇన్‌దిస్ వరల్డ్... ఎట్రాక్షన్ అండ్ ఇన్‌ఫాట్యువేషన్ దట్సాల్... అకర్షణ, మొహం తగ్గిపోయాక తెలుస్తుంది అసలు ప్రేమ అంటే ఏవిటో.

ఆకర్షణ ఇద్దరు వ్యక్తుల్ని సన్నిహితుల్ని చేస్తే మోహం ఇద్దరు వ్యక్తుల్ని ఏకం చేస్తుంది... ఆ మోహం తీరాక ఎడమొగం, పెడమొగం కాదంటావా?" సూటిగా ప్రశ్నించాడాయన.

"ఓన్లీ ఎట్రాక్షన్, ఓన్లీ ఇన్‌ఫాట్యువేషన్లే ప్రేమంటే నేనొప్పుకోను" దృఢంగా, ధైర్యంగా అంది జానకి.

"ప్రేమంటే కొంతమంది దృష్టిలో డబ్బుకూడా... కాదంటావా" లేచి నిలబడ్డాడు రాజ్‌మోహన్‌రావు.

అటూ ఇటూ తిరగడం ప్రారంభించాడు.

సరిగ్గా అదే సమయంలో బయట మారుతీవ్యాన్‌లోంచి దిగాడు సమర్ధే. నేరుగా లోపలికి రాబోయిన సమర్ధేని వారించాడు చిత్తరంజన్.

"ఏం?" ప్రశ్నించాడు కోపంగా సమర్థే.

"మిమ్మల్ని సాయంత్రం ఆరు గంటలకు టెన్నిస్ కోర్టులో కలవమని చెప్పారు ఛైర్మన్‌గారు."

"జానకి వచ్చిందా?"

"తెలీదు...."

"తెలీదా....?"

"ఒకమ్మాయి వచ్చింది... ఆ అమ్మాయితో ఛైర్మన్‌గారు పర్సనల్‌గా మాట్లాడుతున్నారు పిలిస్తేనేగాని, లోపలికి రావద్దని చెప్పారు-బహుశా ఆ అమ్మాయి జానకిగారు కావచ్చేమో...."

చిత్తరంజన్‌ని ఈడ్చి కొట్టాలనిపించింది సమర్థేకి. ఎందుకో సంయమనం పాటించాడు.

డాడీ ఇన్ని జాగ్రత్తలు ఎందుకు తీసుకుంటున్నారు? అసలు డాడీ ఉద్దేశ్యం ఏమిటి?

తన రూల్స్‌కి ఎవరయినా భిన్నంగా ప్రవర్తిస్తే రాజ్‌మోహన్‌రావు సహించలేడు- క్షమించలేడు.

అందుకే మరో మాట మాట్లాడకుండా వెనుదిరిగాడు సమర్థే.

అతని ఆలోచనల నిండా జానకి... జానకి...

* * * * *

"మిస్ జానకీ... మీ ఇద్దరికీ పరిచయమై పూర్తిగా పది రోజులు కాలేదు. మాట్లాడుకుని వారం రోజులు కాలేదు సమర్థే కోటీశ్వరుడు... నువ్వు మిడిల్‌క్లాస్ అమ్మాయివి. అతడు నిన్ను ప్రేమించడం వెనుక వున్నది కేవలం మోహం అని నేనంటాను.. అలాగే నువ్వు అతన్ని ప్రేమించడం ఆకర్షణ అని నేనంటాను."

"కాదని నేనంటాను.. యూ నో డెఫినెషన్ ఆఫ్ లవ్ ఎట్ ఫస్ట్ సైట్. తొలి చూపులోనే కొందరికి ప్రేమ అంకురిస్తుంది. మరి కొందరికి మలి చూపులో జనిస్తుంది. ఇంకొందరు సుదీర్ఘ పరిచయం తర్వాత ప్రేమించు కుంటారు... మరెందరో ప్రేమించి పెళ్ళి చేసుకుంటే, ఇంకొందరు పెళ్ళిచేసుకుని ప్రేమించుకుంటారు- కొందరిలో కలహం నుంచి ప్రేమ పుడుతుంది...

ఇంకొంతమంది విషయంలో ద్వేషం ప్రేమగా మారుతుంది.....” ఆవేశంగా అంది జానకి.

“ఒకే... ఒకే... ఐ టూ ఎగ్రీ విత్ యూ, కొందరు అందం చూసి, ఇంకొందరు అభిరుచులు చూసి, మరి కొందరు కాదు... చాలామంది ఆస్తి చూసి ప్రేమించుకుంటారు అవునా?” వ్యంగ్యంగా అన్నాడు రాజ్‌మోహన్‌రావు.

“అది మీ దృష్టిలో... మీ లాంటివారి దృష్టిలో కావచ్చు... నా దృష్టిలో, సమర్ధే దృష్టిలో కాదు మీ కంపెనీలో ఉద్యోగం చేయడానికి సుదీర్ఘకాలంతో కూడుకున్న అనుభవం అవసరం కావచ్చు. ప్రేమ జనించటానికి కాలంతో, అనుభవంతో అవసరం లేదు. వ్యాపారపరంగా మీతో పోటీపడి, మిమ్మల్ని దెబ్బతీయటానికి క్లిష్టతరమైన అనుభవం అవసరం కావచ్చు... ప్రేమించు కోటానికి కాదు.

అసలంతకు ముందు అనుభవంలోలేనిది- అప్పుడే అనుభవంలో కొచ్చేది ప్రేమ.....” ఎందుకో తెలియని ధైర్యం ఆమెలో ప్రవేశించింది. దాంతోటే కోపంతో, కసితో సమాధానాలిస్తోందామె.

ఆమె మాటల్లో వున్న పదునుకు, ఆమె మాటల వెనక అంతర్లీనంగా వున్న భావాలకు చకితుడయ్యాడు రాజ్‌మోహన్‌రావు.

“యూరప్‌లో వీనస్-మనకు రతీ మన్మధులూ శృంగార దేవతలే కాని, ప్రేమ దేవతలు కాదు కదా....” తిరిగి రెట్టించాడాయన.

“ప్రేమ భగవత్ స్వరూపం... ఈ భగవత్ స్వరూపంలో కామవికారా లుండవు. అలవికాని శోకభారం వేదనో ద్వేషాలే వుంటాయి. ప్రేమలేని జీవితం కంటే. ఫలించకపోయినాసరే ప్రేమించి దుఃఖించమన్నారు గొప్పవారు.”

“ఎవరువారు.....” కళ్ళు పెద్దవిగా చేసుకుని అడిగాడు రాజ్‌మోహన్ రావు.

“ఈ సుఖంబును గష్టంబు నెందుకొరకు!

ఈ భవంబును నాశంబు నెందుకొరకు

ఈ జగంబున సన్నియు నెందుకొరకు

ప్రేమ కొరకు, ప్రేమ కొరకు, ప్రేమ కొరకు” అని వినదించారు వెంట పార్వతీశ్వర కవులు సకల చరాచర విశ్వంలో దాని గమనంలో ప్రేమనే దర్శించారు

వారు. ప్రేమించడం అన్నది నీరు దిగువకు పారటం, గాలి వీచటమంత సహజమైనదన్నాడు బావకవితోద్యమ రథసారథి దేవులపల్లి కృష్ణశాస్త్రి.

సౌరభములేల చిమ్ము పుష్పవ్రజంబు?

చంద్రికలనేల వెదజల్లు చందమామ?

ఏల సలిలంబుపారు? గాడ్పేల విసరు?

ఏల నా హృదయంబు ప్రేమించు నిన్ను?

ప్రేమ సహజమైనదనే దీని భావం. ప్రేమ ప్రేమకోసమేనన్నదే దీని భావం.....” ఉద్వేగంగా అంది జానకి.

ఆమె విషయ పరిజ్ఞానానికి విస్మయపడ్డాడు రాజ్‌మోహన్‌రావు.

“ప్రేమకు ఇంగ్లీషు నిఘంటువు ఏమి నిర్వచనం ఇచ్చిందో తెలుసా? ఆనందం కలిగించే దానివల్ల జనించే మానసికమైన అనురాగమని, స్త్రీ పురుషులకు మధ్య పరస్పరం ఏర్పడే గాఢమైన అనుబంధమని శారీరకమైన అనుబంధమని” చివరి పదాన్ని వత్తిపలుకుతూ అన్నాడు రాజ్‌మోహన్‌రావు.

“మీరా చివరి పదం– శారీరకమైన అనుబంధం అనేదాన్ని వత్తి పలికినా, దానికి ముందున్న పదాలే నా సమాధానం మానసికమైన అనురాగాన్ని, స్త్రీ పురుషులకు మధ్య పరస్పరం ఏర్పడే గాఢమయిన అనుబంధం – అనే పదాల్ని నేనూ వత్తి పలుకగలను–”

షాక్ తిన్నట్లయిపోయాడు రాజ్‌మోహన్‌రావు. తనన్న మాటల్ని తనమీదకు ఉపయోగించినందుకు.

“అయితే ప్లెటోలిక్ లవ్ ఈ ప్రపంచంలో ఉందంటావ్...? అసలీపదం.... మనది కాదేమో... యూరోపియన్స్‌దేమో....” తిరిగి అన్నాడాయన.

ప్రేమ ప్రేమను ప్రేమించడానికి ప్రేమిస్తుంది.

ప్రేమ ప్రేమను ప్రేమగా ప్రేమిస్తుంది

ప్రేమను ప్రేమించిన ప్రేమ ప్రేమదే

ప్రేమించబడిన ప్రేమను ప్రేమిస్తుంది–

ఇదన్నదెవరో తెలుసా? జేమ్స్‌జాయస్. ఆయన యూరోపియనే” చకచకా అంత స్పాంటేనియస్‌గా ఈమె సమాధానాలెలా ఇవ్వగలుగుతోంది?

రాజమోహన్‌రావు ఖిన్నుడయిపోయాడు.

"ప్రేమ ఏ రూపంలో ఉన్నా విశ్వవ్యాప్తమైంది కవులకూ కళా కారులకూ అది లేనిదే బ్రతకలేదు ప్రేమనుంచే కళాఖండాలు పుట్టాయి- ప్రపంచ ప్రఖ్యాత పెయింటర్ లియోనార్డ్ డావిన్సీ అసలు పేరేమిటో తెలుసా మీకు? డావిన్సీ మాత్రమే - లియోనార్డ్ అన్నది తనకు మోడల్‌గా కూర్చున్న యువతిపేరు.

45 సంత్సరాలు ఫ్రాన్సిస్‌కో అనే యూరోపియన్ జమిందారు భార్యే లియోనార్డ్.

డావిన్సీ కేవలం ప్రాన్సిస్‌కో అడిగాడనే మోనాలిసా చిత్రాన్ని సృష్టించాడు. లియోనార్డ్‌ని చూసే మోనాలిసా పెయింటింగ్‌ని సృష్టించాడు డావిన్సీ, డబ్బుకోసం సృష్టించలేదు.

లియోనార్డ్‌ను చూసిన తొలిచూపులోనే డావిన్సీ ఆమెను అంతరంగం లోనే ప్రేమించాడు. అందులో మానవ సహజమైన ప్రేమతప్ప ఇన్‌ఫాట్యువేషన్ లేదు.

ఆ పెయింటింగ్ అయిపోయాక డావిన్సీ మళ్ళీ ఆమెను చూడలేదు. అయినా తన చివరి దశవరకూ ఆమెను లోలోపల ప్రేమించాడు కళాకారునిగా ఆరాధించాడు.

పెయింటింగ్ పూర్తయ్యాక తన పేరుకు ముందు లియోనార్డ్ పేరును తగిలించుకున్నాడు.

అప్పటినుంచే ఆయన్ని లియోనార్డ్ డావిన్సీగా ప్రపంచం గుర్తిస్తుంది.

ప్లెటోనిక్ లవ్‌నుంచి పుట్టిన ఆ కళాఖండం విలువ మీ వ్యాపార భాషతో చెప్పాలంటే అది ఇప్పుడు నాలుగు వందల కోట్ల ఖరీదు చేస్తుంది.

అక్కడిదాకా ఎందుకు?

రష్యాలో ముప్పై సంవత్సరాలబాటు తెలుగు సెక్షన్‌కి ఎడిటర్‌గా పనిచేసిన ఉప్పల లక్ష్మణరావుగారి మెల్లీ సోలింగర్ అనే రష్యన్ వనితని ప్రేమించి పెళ్ళిచేసుకుని ఆమెతో శారీరక సంబంధం లేకుండానే నలభై ఏళ్ళు సంసారం చేసాడు. కావాలనే ఆయన ఆ ఎక్స్‌పరిమెంట్ చేసాడు. అతడు-ఆమె ఒక అద్భుతమైన నవలనుకూడా రాసిన ఆయన 1992లో బరంపురంలో చని పోయాడు.

ఇవన్నీ మీ కంటికి కనిపించవా" ఆమెలోని ఆవేశానికి పిచ్చెత్తిపోయాడు రాజ్‌మోహన్‌రావు.

"ప్రేమనుంచి అపురూపమైన కళాఖండాలు పుట్టాయి. ప్రేమ నుంచే మహాసామ్రాజ్యాలు నిలిచాయి. కూలాయి ప్రేమనుంచే అద్భుత విషాదాంత కావ్యాలు వెలిసాయి. తాజ్‌మహళ్లు లేచాయి."

తన ప్రేమ గురించిన చింతకన్నా ఈ ప్రపంచంలో నిజమయిన ప్రేమ లేదని మొండిగా వాదిస్తున్న ఆయన్ని ఓడించాలనే పట్టుదలే ఆమెలో ఇప్పుడు అధికంగా వుంది.

"లవ్... ఇట్ ఎ కెమికల్ రియాక్షన్. ప్రేమజ్వాలను రేపే డోపమైన్, నోరిఫినెఫ్రిన్, ఫెనిథెలిమిన్ అనే రసాయనాలు యాంపిట మిన్స్‌కు తోబుట్టువులు ఇవే ప్రేమమైకాన్ని కలిగిస్తాయి, యూనో...." ఇంకేదో చెప్పబోయాడు రాజ్‌మోహన్‌రావు.

ఆయన మాటలకు జానకి నవ్వింది.

"మీ అభిప్రాయమే సరయినదని చెప్పడానికి మంచి సపోర్టింగ్ మెటీరియల్‌నే సేకరించినట్లున్నారు ఇంకా నయం తల్లికి తనబిడ్డలమీద ప్రేమ వుండటానికి ఆమె గర్భసంచిలోని రసాయనాలే కారణమని, ఇంకా చరాచరసృష్టి, భగవంతుడు, ప్రకృతికూడా కెమికల్స్ రియాక్షన్సే అని చెప్పలేదు.

ఆమె కనుబొమలవేపు సూటిగా చూసాడు రాజ్‌మోహన్‌రావు.

ఆమె అభిప్రాయాల్ని తీవ్రంగా విభేదించాలనే నిర్ణయానికొచ్చేసా డాయన.

"నువ్వెన్ని చెప్పినా లవ్ ఈజ్ ఎ ట్రాష్-" అన్నాడు.

ఆ మాటలకు భారంగా వూపిరి పీల్చి ఒక్కక్షణం మౌనంగా అతనివేపు చూసి-

"పాపం! మీ జీవితంలో మీకు నిజమైన ప్రేమ దక్కి వుండకపోవచ్చు- అందుకే వ్యాపారంలో ఎదిగారు - జీవితంలో కృంగిపోయి ఇలాంటి స్టేట్ మెంట్స్ ఇస్తున్నారు. మీరు బిజినెస్‌లో కోటీశ్వరులు- ప్రేమ జీవితంలో జీరో.

మీకు కోపం రాదంటే నేనొక విషయాన్ని అడుగుతాను - జవాబు చెపుతారా?"

రాజ్‌మోహన్‌రావు జీవితంలో ఎప్పుడూ ఎదురవని విచిత్రమైన పరిస్థితి అది!

"అడుగు–"

"మీరు మీ మాతృప్రేమకు దూరమయ్యారు... అలాగే భార్య ప్రేమకు కూడా దూరమైవుంటారు... మీలో బిజినెస్ స్వభావం, మీ భార్యలో ప్రేమస్వభావం మీ అబ్బాయి సమర్ధేకు వచ్చుంటాయి... లేకపోతే... అతను ఎప్పుడో పిచ్చివాడై పోయుండేవాడు... కాదంటారా?" అంది జానకి.

"హౌ డేర్ షి ఈజ్...." నోటివరకూ వచ్చింది ఆ మాటలకు రాజ్‌మోహన్‌రావు నరాలు సడన్‌గా చిట్లిపోయినట్లుగా అయిపోయాయి.

షాక్ తినేసాడతను.

కొంతసేపు అచేతనంగా అయిపోయాడు. కాని ఆ విషయం జానకి గమనించకుండా జాగ్రత్తపడ్డాడు.

కాసేపయ్యాక నెమ్మదిగా అడిగాడయన.

"సమర్ధే... తన తల్లి గురించి నీతో ఏమైనా మాట్లాడాడా?"

"ఆ విషయం అతను నాతో మాట్లాడాడని బెదిరిపోతున్నారా? ఐ పిటీయూ– రెస్పెక్టెడ్ బిజినెస్ మాగ్నెట్... మనుషుల మనసుల్లోని చాలా విషయాలు వారివారి మౌనం, ప్రవర్తనద్వారా తెలుసుకోవచ్చనే విషయం మీకింతవరకూ తెలియకపోవడం విచిత్రం...."

నిశ్చేష్టుడై చైసాడాయన.

"మీ సమర్ధే... నన్నెందుకు ప్రేమిస్తున్నాడో ఇప్పుడైనా మీరూహించారా?"

"చెప్పు...." నిర్లిప్తంగా అన్నాడాయన.

"జీవితంలో సమర్ధే కోల్పోయిన ప్రేమను నాలో వెతుక్కుంటున్నాడు"

ఇద్దరిమధ్యా కొద్దిక్షణాలు నిశ్శబ్దం.

"నువ్వేన్నయినా చెప్పు... మీమధ్య వున్నది కేవలం ఆకర్షణే. ఆ ఆకర్షణకు లీడ్ చేసిందేమిటో తెలుసా?" అడిగాడాయన.

"చెప్పండి"

"డబ్బు... కేవలం డబ్బు... మనీ ఈజ్ ద పవర్. మనీ ఈజ్ లవ్... నీకు డబ్బు అవసరం చాలా వుందని నాకు తెలుసు... లీవ్ హిమ్ ఐ సే... విల్ గిల్‌యూ... హేండ్ సమ్ ఎమౌంట్... పది రోజులు పరిచయానికి.... పది

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ilage+Preminchi+Nirupinchu+2**

* * *